మేళ్లచెర్వు : జాతర ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రావ్

భక్తులకు ఇబ్బందులు రానీయొద్దు

- కలెక్టర్ ఎస్.వెంకట్రావ్
- మేళ్లచెర్వులో జాతర ఏర్పాట్లు పరిశీలన

మేళ్లచెర్వు, ఫిబ్రవరి 17 : మేళ్లచెర్వు జాతరకు సంబంధించి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అధికారులను ఆదేశించారు. స్థానిక స్వయంభూ శంభులింగేశ్వర స్వామి ఆలయంలో మార్చి 8 నుంచి 12 వరకు జరుగనున్న మహా శివరాత్రి జాతర ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. భక్తులకు తాగునీరు, శానిటేషన్, క్యూలైన్లతో పాటు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పార్కింగ్‌లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డికి సూచించారు. జాతరకు ఇటీవల మంజూరైన రూ.కోటి నిధులను సద్వినియోగం చేయాలన్నారు. ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాలు, ఫ్లడ్ లైట్లు ఏర్పాటు చేయాలన్నారు. మూడు రోజుల్లో మరోమారు వచ్చి అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీపీ కొట్టె పద్మాసైదేశ్వర్‌రావు, జడ్పీటీసీ శాగం రెడ్డి పద్మాగోవిందరెడ్డి, తాసీల్దార్ జ్యోతి, ఎంపీడీఓ ఖాజా అజ్గర్‌అలీ, కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేశ్, గ్రామ పెద్దలు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

సాగర్ సిమెంట్స్ విస్తరణపై ప్రజాభిప్రాయం

మఠంపల్లి : మండలంలోని సాగర్ సిమెంట్స్ పరిశ్రమ మైనింగ్ విస్తరణకు శనివారం ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించగా 95 శాతం విస్తరణకు అనుకూలంగా ప్రజల నుంచి స్పందన వచ్చినట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ తెలిపారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ప్రజాభిప్రాయ సేకరణలో మొత్తం 56 మంది పాల్గొనగా 53 మంది విస్తరణకు అనుకూలంగా, ముగ్గురు వ్యతిరేకంగా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అందరూ పరిశ్రమలో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, 20 ఏండ్లుగా పని చేస్తున్న వారిని పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరినట్లు చెప్పారు. ప్రజలు వ్యక్తపరిచిన విషయాలు లైవ్ రికార్డ్ చేయడం జరిగిందని, యథాతథంగా పర్యావరణ శాఖకు పంపుతామన్నారు. ప్రజలు ముఖ్యంగా వైద్యం గురించి అడిగారని పరిశ్రమ వారితో మాట్లాడి హాస్పిటల్ నిర్మించి క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధులకు డాక్టర్లను ఏర్పాటు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. పరిశ్రమ తరుపున ప్రెసిడెంట్ ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలు వ్యక్తపరిచిన విధంగా, అధికారులు సూచించిన మేరకు తమ పరిశ్రమ ద్వారా విద్య, వైద్యం, ఉపాధితో పాటు ముఖ్యంగా పర్యావరణానికి ఎటువంటి హాని జరుగకుండా నిబంధనల ప్రకారం పరిశ్రమను నడుపుతామని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ జగదీశ్‌రెడ్డి, పరిశ్రమ సీనియర్ ప్రెసిడెంట్ ఎంవీ రమణమూర్తి, మైన్స్ డీజీఎం సుబ్రహ్మణ్యం, పరిశ్రమ ప్రతినిధి తూడి వెంకట్‌రెడ్డి, పర్యావరణ ఈఈ సురేశ్ బాబు, తాసీల్దార్ మంగ, కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సీఐలు చరమందరాజు, రజితారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న నైనా జైస్వాల్

చీకటిని పారదోలే వెలుతురు విద్య

- ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్

హుజూర్‌నగర్, ఫిబ్రవరి 17 : చీకటిని పారదోలే వెలుతురు విద్య అని ప్రపంచ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి నైనా జైస్వాల్, ఐఆర్ఎస్ సందీప్ భగ అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లోని గ్రీన్‌వుడ్ పాఠశాలలో ఏర్పాటు చేసిన మోటివేషనల్ స్పీచ్, యాన్యువల్ అవార్డుల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం నేర్చుకోవాలన్నారు. నిరంతర సాధనతో జీవితంలో విజయం సులభమవుతుందని తెలిపారు. సాధ్యమైనంత వరకు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని సూచించారు. చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుని పుట్టిన ఊరు, తల్లిదండ్రులకు పేరు తేవాలన్నారు. అనంతరం విద్యార్థులకు అవార్డులను పంపిణీ చేశారు. పాఠశాల చైర్మన్ మరెడ్డి, డైరెక్టర్ సరిత, కరస్పాడెంట్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ రాజారావు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలో విద్యార్థిని ప్రతిభ

అర్వపల్లి, ఫిబ్రవరి 17 : మండలంలోని తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న గ్రామ నివాసి వేములకొండ సుప్రియ ఇటీవల ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లో అండర్-14 విభాగంలో జాతీయ స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపింది. దాంతో అదే గ్రామానికి చెందిన సూర్యాపేట జడ్పీటీసీ జీడి భిక్షం శనివారం పాఠశాలలో విద్యార్థిని సుప్రియను శాలువాతో సన్మానించారు. వాలీబాల్ పోటీలకు తన వంతు సహాయంగా రూ.5 వేలు పాఠశాలకు అందజేశారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

ప్లాట్ అమ్మబడును
నల్లగొండ పట్టణంలో సాగర్ హైవేకి అతి దగ్గరగా జూలకంటి ఇంద్రారెడ్డి ఫంక్షన్ హాల్ ప్రక్కన వున్న పడమర ఫేస్ 215 చ॥గజముల ప్లాట్ అమ్మబడును. సంప్ర॥9963729593.
NLG-310794

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

ప్లాట్లు కొనబడును
★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును
★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటనం ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount 5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777636
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | పోచంపల్లి : 9182777631

ఆత్మకూర్.ఎస్ : దండుమైసమ్మ ఆలయంలో పూజలు నిర్వహించి కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహారావు

మఠంపల్లి : మండల కేంద్రంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు



సూర్యాపేట టౌన్ : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తెలంగాణ అభివృద్ధి ప్రదాత కేసీఆర్

- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్
- జిల్లా వ్యాప్తంగా ఘనంగా బీఆర్ఎస్ నాయకుడు కేసీఆర్ జన్మదిన వేడుకలు

కోదాడ, ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నేత, దేశంలో రాష్ట్రాన్ని నంబర్‌వన్‌గా నిలిపిన మహనీయుడు మాజీ సీఎం కేసీఆర్ అని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఘనంగా నిర్వహించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. కేసీఆర్ నిండు నూరేండ్లు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజా సేవలో కొనసాగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు పైడిమరి సత్యబాబు, బెజవాడ శ్రావణ్ సుందర్‌బాబు, లలిత, భాగ్యమ్మ, గంధం చలిగంటి వెంకట్, సంగిశెట్టి గోపాల్ పాల్గొన్నారు.

ప్రతీక్షణం ప్రజల గురించి తపించే నాయకుడు కేసీఆర్

సూర్యాపేట టౌన్ : ప్రతీక్షణం ప్రజల గురించి పరితపించే నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ అని సూర్యాపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వై.వెంకటేశ్వర్లు అన్నారు. కేసీఆర్ జన్మదిన వేడుకలను పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో అల్పాహారం అందజేతతో పాటు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో భారీ కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సవరాల సత్యనారాయణ, జిల్లా నాయకులు గండూరి ప్రకాశ్ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ నేరేడుచర్ల పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్థానిక ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగండ్ల శ్రీధర్, మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కొణతం లచ్చిరెడ్డి పాల్గొన్నారు.

మఠంపల్లి : మఠంపల్లి మండలంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్, జడ్పీటీసీ జగన్‌నాయక్, మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య, కోలాహలం కృష్ణంరాజు పాల్గొన్నారు.

గరిడేపల్లి : కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఎంపీటీసీ కడియం స్వప్నావెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్‌చేసి, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ మాజీ మండల ప్రధాన కార్యదర్శి మన్సూర్ అలీ, మాజీ ఎంపీటీసీ పెండెం వీరయ్యగౌడ్, మాజీ సర్పంచ్ సీతారాంరెడ్డి పాల్గొన్నారు.

పాలకవీడు : మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేసీఆర్ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ జాన్‌పహాడ్ దర్గాలో సైదులు బాబా సమాధుల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూక్యా రవినాయక్, పీఏసీఎస్ చైర్మన్ ఎరెడ్ల సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ సోషల్ మీడియా మండలాధ్యక్షుడు వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : హుజూర్‌నగర్‌లో మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి నివాసంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జక్కుల వీరయ్య, బీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్ పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : బీఆర్ఎస్ కోదాడ పట్టణాధ్యక్షుడు చందు నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ, కట్టెబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎస్‌డీ బషీర్, చంద్రన్న పాల్గొన్నారు.

మునగాల : మాజీ సీఎం పుట్టిన రోజు వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు తొగరు రమేశ్, మాజీ జడ్పీటీసీ కోల ఉపేందర్‌రావు, తాడ్వాయి సహకార సంఘం చైర్మన్ తొగరు సీతారాములు పాల్గొన్నారు.

తిరుమలగిరి : బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘునందన్‌రెడ్డి ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుంగతుర్తి : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర గుడిపాటి సైదులు, గుండగాని రాములుగౌడ్ పాల్గొన్నారు.

నాగారం : మండల కేంద్రంలో తెలంగాణ జాతిపిత కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుండగాని అంబయ్య, మండల ఉపాధ్యక్షుడు దోమల బాలమల్లు, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి చిల్లర చంద్రమౌళి పాల్గొన్నారు.

నూతనకల్ : కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు భూరెడ్డి సంజీవరెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు బద్దం ప్రశాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సూర్యాపేట రూరల్ : కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను స్థానిక జనగామ క్రాస్ రోడ్డులో జడ్పీటీసీ జీడి భిక్షం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసాని శ్రీనివాస్‌నాయుడు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండలంలోని అనంతారం ఎక్స్‌రోడ్ వైనతేయ గ్రూప్స్ ఆవరణలో జడ్పీటీసీ మామిడి అనితాఅంజయ్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగేంధర్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమములో పీఏసీఎస్ చైర్మన్ నాతాల జానకిరాంరెడ్డి పాల్గొన్నారు.

ఆత్మకూర్.ఎస్ : మండల వ్యాప్తంగా కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తూడి నర్సింహారావుతో పాటు మండల నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనాచాయనరెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మర్ల చంద్రారెడ్డి, ఎంపీటీసీలు వెంకట్‌రెడ్డి, ముత్తయ్య పాల్గొన్నారు.

నేరేడుచర్ల : కేక్‌కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

సూర్యాపేట రూరల్ : జనగామ రోడ్డులో మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెన్‌పహాడ్ : కేక్ కట్ చేస్తున్న జడ్పీటీసీ అనితాఅంజయ్య

గరిడేపల్లి : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నూతనకల్ : మండల కేంద్రంలో కేక్ కట్ చేసి తినిపించుకుంటున్న బీఆర్ఎస్ నాయకులు

పాలకవీడు : కేసీఆర్ జన్మదిన సందర్భంగా జాన్‌పహాడ్ దర్గాలో ప్రార్థనలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నాగారం : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

తుంగతుర్తి : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ రూరల్ : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నాగేశ్వర్‌రావు

చిలుకూరు : గ్రంథాలయంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

నడిగూడెం : బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

తిరుమలగిరి : కేసీఆర్ జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండల శ్రేణులు

పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని వినియోగించుకోవాలి

- ఎంపీటీసీ ఉపేందర్

నాగిరెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో మాట్లాడుతున్న ఎంపీటీసీ ఉపేందర్

పాలకవీడు, ఫిబ్రవరి 17 : కేంద్ర ప్రభుత్వం వృత్తి ఆధారిత వారి కోసం ప్రవేశపెట్టిన పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాలకవీడు ఎంపీటీసీ ఉపేందర్ అన్నారు. శనివారం మండలంలోని నాగిరెడ్డిగూడెంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. అర్హులు మీ సేవా పథకం ద్వారా నమోదు చేసుకోవాలని, ఎంపికైన వారికి 5 రోజుల శిక్షణ, కిట్ కోసం రూ.15 వేలు, ఐదు శాతం వడ్డీతో రూ. లక్ష ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 18 నెలల్లో రుణం చెల్లిస్తే తిరిగి రూ.2 లక్షలు పొందవచ్చని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు జ్యోతి మీనా, జితేందర్‌రెడ్డి, భిక్షం పాల్గొన్నారు.

నాగారం : పీఎం విశ్వకర్మ యోజన పథకానికి అర్హులు ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ శ్రీనివాస్ అన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీల్లో సమావేశాలు ఏర్పాటు అవగాహన కల్పించాలని సూచించారు.

20 నుంచి యోగానందుడి బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అర్వపల్లి, ఫిబ్రవరి 17 : ఈ నెల 20 నుంచి మార్చి 8 వరకు యోగానందుడి బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయి. శనివారం అర్వపల్లి యోగానంద లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం ఆవరణలో ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ఆలయ కమిటీ సభ్యులు ఆవిష్కరించి మాట్లాడారు. ఈ 24న కల్యాణం, 26న రథోత్సవం, 28న పోన్నోత్సవం, మార్చి 5న పారువేట కార్యక్రమాలు జరుగనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు దరూరి యోగానందచార్యులు, ఉత్సవ కమిటీ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి,

మండలాధ్యక్షుడు మోరపాక సత్యం, ధర్మకర్తలు కనుకు రేణుక, జేరిపోతుల సోమయ్య, దిర్శనపు కృష్ణమూర్తి, ఈఓ వై.శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

పాలకవీడు పంచాయతీ కార్యాలయంలో షార్ట్ సర్క్యూట్

పాలకవీడు, ఫిబ్రవరి 17 : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగింది. దాంతో పంచాయతీ కార్యాలయంలో పెద్ద ఎత్తున పొగలు రావడంతో సమీప ప్రజలు గుర్తించి అధికారులను అప్రమత్తం చేశారు. పలువురు గ్రామస్తులు లోపలికి వెళ్లి మంటలను ఆర్పివేయడంతో ప్రమాదం తప్పింది. కార్యాలయంలో విద్యుత్ మోటార్ ఎక్కువ సేపు వేసి ఉంచడంతో షార్ట్ సర్క్యూట్ జరిగిందని, ప్రమాదంలో మీటర్, విద్యుత్ వైర్లు కాలిపోయినట్లు, పంచాయతీ రికార్డులకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని అధికారులు తెలిపారు.